సుస్థిర అభివృద్ధి లక్ష్యాలపై దృష్టి

–జిల్లా కలెక్టర్ డాక్టర్ కృతికా శుక్లా

విశాలాంధ్ర-కాకినాడ: బడిబయట, డ్రాప్ ఔట్ పిల్లలను పాఠశాలల్లో చేర్చేందుకు చర్యలు చేపట్టడంతో పాటు జిల్లాలో సుస్థిర అభివృద్ధి లక్ష్యాల అంశాలపై దృష్టిపెట్టాలని జిల్లా కలెక్టర్ డా. కృతికా శుక్లా అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.ఎస్.జవహర్ రెడ్డి..రాష్ట్ర ఉన్నత స్థాయి అధికారులతో కలిసి శుక్రవారం అమరావతి నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌కు కాకినాడ కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ డా. కృతికా శుక్లా..జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ, అసిస్టెంట్ కలెక్టరు ప్రఖర్ జైన్ వివిధ శాఖల అధికారులతో కలిసి హాజరయ్యారు. సుస్థిర అభివృద్ధి లక్ష్యాలుబీ వైద్య ఆరోగ్యం, మహిళా శిశు సంక్షేమంబీ పాఠశాల విద్యా శాఖకు సంబంధించి పదోతరగతి పరీక్షల నిర్వహణ, జగనన్న గోరు ముద్ద, మన బడి నాడు-నేడు గ్రామ/వార్డు సచివాలయాల్లో స్పందన, గడప గడపకు మన ప్రభుత్వం అర్జీల పరిష్కారం ఇతర ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలపై సీఎస్ జవహర్ రెడ్డి..కలెక్టర్లతో సమీక్షించారు. అనంతరం జిల్లా కలెక్టరు కృతికా శుక్లా అధికారులతో మాట్లాడుతూ ఎన్సీడి సర్వేలో భాగంగా ఆధార్ అనుసంధానం చేసే ప్రక్రియ, బిపి, డయాబెటిస్ వ్యాధిగ్రస్తులను గుర్తించి వారికి సక్రమంగా వైద్య సేవలు అందించేలా చూడాలన్నారు. రక్త హీనతపై ప్రత్యేక దృష్టి సారించాలని, హై రిస్క్ గర్భవతులకు వారం రోజుల ముందుగానే ఆసుపత్రులకు తరలి ంచి సుఖ ప్రసవం జరిగేలా చూడాలన్నారు. అదేవిధంగా తల్లీబిడ్డ ఎక్స్ప్రెస్ ద్వారా బాలింతలను తరలించేలా చర్యలు చేపట్టాలని కలెక్టరు తెలిపారు. బడి బయట, డ్రాప్ ఔట్ పిల్లలను గ్రామవార్డుస్థాయిలో గుర్తించి వారిని రెసిడెన్షి యల్ పాఠశాలల్లో చేర్పించి వారిని వచ్చే విద్యా సంవత్సరంలో పాఠశాలల్లో చేర్పించేలా చర్యలు చేపట్టాలన్నారు. వైఎస్సార్ విలేజ్ క్లినిక్స్ నిర్మాణ పనుల్లో పురోగతి చూపించాలని కలెక్టరు కృతికా శుక్లా తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్‌లో డీఆర్వో కె శ్రీధర్ రెడ్డి, సీపీవో త్రినాథ్, డీఆర్‌డీఏ పీడీ కె.శ్రీరమణి, డీఎం అండ్ హెచ్వో డా ఆర్.రమేష్, డీసీహెచ్ఎస్ డా. పీబీ విష్ణువర్ధిని, డీఈవో కేవీస్వీఎస్.అన్నపూర్ణ, కాకినాడ, పెద్దాపురం డీఎల్డీవోలు తదితరులు హాజరయ్యారు.

రోడ్డుకు మరమ్మతులు చేయించండి మహాప్రభో!

విశాలాంధ్ర-ముమ్మిడివరం: మండలంలోని శ్రీ భగవాన్ బాలయోగి గుడి వద్ద నుంచి సోమిదేవరపాలెం, అయినాపురం వెళ్లే రోడ్డు మార్గాన్ని మరమత్తులు చేయించాలని వాహనదారులు, స్థానికులు, ప్రజలు, సంబంధిత అధికారులను కోరుతున్నారు. కాట్రేనికోన, కందికుప్ప, పల్లంకుర్రు, వెళ్ళుటకు అనువుగా ఉండటం వల్ల నిత్యం సమీప వాహదారులు, ప్రజలు, మహిపాల చెరువు రోడ్డు మార్గం నుంచి కాట్రేనికోన వెళ్లాలంటే దూరం పెరుగుతుందని ప్రయాణికులు, వాహనదారులు వాపోతున్నారు.

నులిపురుగుల నివారణ పై శిక్షణ తరగతులు

విశాలాంధ్ర-ఏలేశ్వరం: వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో నులి పురు గుల నివారణ కార్యక్రమం పై నగర పంచాయతీ కార్యాలయంలో ఏఎన్ఎంలు, ఆశ వర్కర్ల కు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆరోగ్య విస్తరణ అధికారి కే భాస్కరరావు మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ మరియు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి వారి ఆదేశాలు మేరకు మార్చి 14వ తేదీన జాతీయ నులిపురుగుల నివారణ దినం నిర్వహించే సందర్భంగా శుక్రవారం కమిషనర్ కేపీ కొండలరావు, ఎంపీడీవో సూర్యనారాయణ వైద్యాధికారి, బి చంద్రకిరణ్ బాబు ఆధ్వర్యంలో మండలంలో ఉన్న అన్ని పాఠశాలలు, ప్రభుత్వ ప్రైవేటు కళాశాలలు, అంగన్వాడి కేంద్రాలకు సంబంధిత ఏఎన్ఎంలకు శిక్షణా తరగతులు నిర్వహించి అనంతరం నులిపురుగుల నివారణ మాత్రలు అల్బెండజోల్ 400 ఎంజి స్థానిక నగర పంచాయతీ కార్యాలయంలో అందచేయడం జరిగిందన్నారు. మండలంలో అన్ని గ్రామాల్లో (1-19) సంవత్సరం దాటిన పిల్లల నుండి 19 సంవత్సరాల వయస్సు గల సుమారు 16807 మంది పిల్లలకు అంగన్వాడీ, స్కూల్స్, కాలేజీ లలో అయా వయస్సులను అనుసరించి అల్బెండజోల్ 400 అను మాత్రలు ఏఎన్ఎంలు పర్యవేక్షణలో మింగిచడం జరుగుతుందన్నారు. ప్రతీ సంవత్సరం 6 నెలల వ్యవధిలో రెండసార్లు ఈఎన్‌డిడి కార్యక్రమం వైద్యఆరోగ్య శాఖ ద్వారా నిర్వహించబడుతుందనీ తద్వారా రక్తహీనరహితలేని పిల్లల గల సమాజన్ని అందించేందుకు ప్రతీ ఒక్కరూ భాగస్వామ్యులు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ మాణిక్య కుమారి, సూపర్వైజర్స్ (ఆరోగ్య పరిరక్షకులు) ఎస్‌వి రమణ, అప్పలకొండ, ఏసుబాబు, శివరత్నం, ఏఎన్ఎంలు ఆశ వర్కర్లు ఉన్నారు.

13న "జాబ్‌మేళా"

విశాలాంధ్ర-కాకినాడ: "వికాస" కార్యాలయంలో ఈ నెల 13వ తేదీ సోమవారం "జాబ్‌మేళా" నిర్వహిస్తున్నారు. ఈ జాబ్‌మేళాలో డ్రీమ్ వే సాఫ్ట్వేర్ సొల్యూషన్స్లో ఫ్రంట్ ఆఫీస్, వెబ్ డెవలపర్, మొబైల్ యాప్ డెవలపర్, డిజైనర్ & యానిమేటర్, నీట్ (ఐసిఐసిఐ) బ్యాంక్లో రిలేషన్షిప్ మేనేజర్, సీనియర్ ఆఫీసర్, డెక్కన్ కెమికల్స్ ట్రైనీ, ఇండిగో ఎయిర్లైన్స్ లోడర్స్, డ్రైవర్స్, వీల్స్ మార్ట్ ఆటో ఫైనాన్స్లో సేల్స్ ఎగ్జిక్యూటివ్, టెలికాలర్, మెకానిక్ హెల్పర్, గవర్నమెంట్ ప్రాజెక్ట్స్ కాలింగ్ ఏజంట్స్, ఐనాక్స్లో ఆపరేషన్ అసోసియేట్స్, అమెజాన్లో ఎస్ఎస్ఏ ఉద్యోగాలకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నారు. అలాగే డిడియుజికెవై స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ ప్రోగ్రామ్ ద్వారా ట్రైనింగ్ ఇచ్చి ఉద్యోగం కల్పించనున్నారు. పై ఉద్యోగాలకు ఎస్ఎస్‌సి నుండి పిజి వరకు ఉత్తీర్ణులైన 35 సం.లోపు అభ్యర్థులు అర్హులు. వీరికి నెలకు రూ.10,000/నుండి రూ.35,000/- వరకు జీతం + ఇన్సెంటివ్స్, భోజనం, వసతి, రవాణా సౌకర్యం ఆయా ఉద్యోగాలను బట్టి ఉంటుంది. ఆసక్తి గల అభ్యర్థుల oదరూ ఈనెల 13వ తేదీ సోమవారం "వికాస కార్యాలయం, కలెక్టరేట్, కాకినాడ" వద్ద ఉదయం 9 గం.లకు సర్టిఫికెట్స్ జెరాక్స్‌లతో హాజరుకావలెను. మరిన్ని వివరాలకు 8297400666, www.vikasajobs.com సంప్రదించవలెను.

మండల సమావేశానికి హాజరు కాని వారిపై చర్యలు

విశాలాంధ్ర-ఆలమూరు: మండల సమావేశానికి హాజరు కాని అధికారులు పై తక్షణ చర్యలు తీసుకోవాలని కొత్తపేట ఎమ్మెల్యే, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ విప్ చిర్ల జగ్గిరెడ్డి ఎంపీడీవో జాన్ లింకన్‌ను ఆదేశించారు. ఆలమూరు మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపీపీ తోరాటి లక్ష్మణరావు అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే చిర్ల మాట్లాడుతూ అధికారులతో పని చేయించడమే ప్రభుత్వ ముఖ్య ఉద్దేశమని, ప్రజాప్రతినిధులు అందరూ మండల సమావేశానికి హాజరైనప్పుడు అధికారులు ఎందుకు హాజరవ్వరని అన్నారు. మండల సమావేశానికి ప్రజాప్రతినిధులతో పాటు పంచాయతీ కార్యదర్శులు అందరూ హాజరవ్వగా, కొన్ని శాఖలు అధికారులు మాత్రమే హాజరయ్యారు. మరో కొన్ని శాఖల కింద స్థాయి సిబ్బంది హాజరయ్యారు. మండల సమావేశాలు ఇలా నిర్వహిస్తే ప్రజా ప్రతినిధులు అడిగిన సమస్యలపై పరిష్కారం ఎలా అమలవుతుందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం ఇళ్ల స్థలాలు పట్టాలు పొందిన లబ్దిదారులందరికీ భూమిని అప్పగించే చర్యలు చేపట్టామని, త్వరలోనే లే అవుట్ ఫిల్లింగ్ జరుగుతుందని హామీ ఇచ్చారు. అలాగే కాలవలో పూడికతీతలను వెంటనే తొలగించి ప్రతి శివారు పంట భూమికి పూర్తిస్థాయిలో నీరు అందించేందుకు చర్యలు చేపట్టాలని ఇరిగేషన్ ఏఈని ఆదేశించారు. విద్య, వైద్య ఆరోగ్య, త్రాగునీరు, ఐసిడిఎస్, వ్యవసాయ వంటి పలు శాఖలపై సమీక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కే జాన్ లింకన్, మండల ప్రజా పరిషత్ పరిపాలన అధికారి (ఏవో) వి రామ స్వరూప్, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ పోచమ్మ, ఇరిగేషన్ ఏఈ టి కృష్ణ త్రిమూర్తి, పలు శాఖల అధికారులు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలు సిద్ధం చేయాలి

విశాలాంధ్ర - అనపర్తి : రబీ సీజన్ కు సంబంధించి ముందుగానే ధాన్యం కొనుగోలు కేంద్రాలు సిద్ధం చేయాలని సహకార సంఘాల నుంచి సిబ్బందిని కూడా నియమించి రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులకు వ్యవసాయ సలహా మండలి చైర్మన్ పడాల శ్రీనివాసరెడ్డి సూచించారు. శుక్రవారం స్థానిక సచివాలయం -5 రైతు భరోసా కేంద్రంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో చైర్మన్ పడాల మాట్లాడుతూ రబీ సీజన్లో ఎక్కడ కూడా నీటి ఎద్దడి రాకుండా చూడాలని అన్నారు. మండలంలోని చెరువుల్లో నీటిని పరీక్షించి నీరు కలుషితమైతే మార్చే విధంగా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలని మత్స్య శాఖ అధికారులకు పడాల సూచించారు. ఎంపీపీ అంసూరి సూర్యనారాయణ, వ్యవసాయ అధికారి సురేష్, ఫిషరీస్ అసిస్టెంట్ లావణ్య, ఇరిగేషన్ అధికారి శ్రీనివాస్, అగ్రికల్చరల్ అసిస్టెంట్ శరత్ తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్ విద్యార్థులకు సూచన

విశాలాంధ్ర - గోపాలపురం : ఈనెల 15వ తేదీ నుండి జరిగే ఇంటర్మీడియట్ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు పరీక్ష కేంద్రానికి అరగంట ముందుగా చేరుకోవాలని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బాలికల ఆశ్రమ పాఠశాల ప్రిన్సిపాల్ టి ఉమాదేవి, కొండవీటి డిగ్రీ కళాశాల చీఫ్ సూపర్నెంట్ అరుణోదయ కుమార్ విద్యార్థులకు సూచించారు. శుక్రవారం పాత్రికేయులతో మాట్లాడుతూ ఈనెల 15వ తేదీ నుండి ఏప్రిల్1 వ తేదీ వరకు ఉదయం 9 గంటల నుండి 12 గంటల వరకు పరీక్షలు జరుగుతాయని అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బాలికల ఆశ్రమం పాఠశాలలో 393 మంది విద్యార్థులు పరీక్షలు హాజరవుతారని, అదేవిధంగా కొండవీటి డిగ్రీ కళాశాలకు విద్యార్థులు పరీక్షలు హాజరవుతారని, డిపార్ట్మెంట్ అధికారి యు వెంకటరమణ పర్యవేక్షణలో జరుగుతాయని అన్నారు.

రోడ్డు ప్రమాదంలో తండ్రి, కొడుకు మృతి

విశాలాంధ్ర - సామర్లకోట : సామర్లకోటలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ రోడ్డు ప్రమాదంలో తండ్రి కొడుకులు అక్కడికక్కడే మృతి చెందారు. ఓవర్ బ్రిడ్జి పై అపెక్స్ కంపెనీకి చెందిన బస్సు వేగంగా రావడంతో ఎదురుగా ఎక్సెల్ మోటార్ సైకిల్ పై వెళ్తున్న పుప్పాల మంగబ్బాయ్ 60, పుప్పాల సత్తిబాబు 45 అక్కడికక్కడే మృతి చెందారు. మృతి చెందిన వారి బంధువులు రోడ్డుపై బైఠాయించి అన్యాయంగా గుద్ది చంపేశారని ధర్నా చేశారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకునే కేసు నమోదు చేసి బాధ్యులపై చర్యలు తీసుకుంటామని తీసుకుంటామన్నారు.

యువకుడి ఆత్మహత్య

విశాలాంధ్ర - ఆత్రేయపురం : మండల కేంద్రంలో ర్యాలి గ్రామంలోని మందు తాగి ఆత్మహత్యాయత్నం చేసిన యువకుడు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఆత్రేయపురం ఎస్సై సిహెచ్ సుధాకర్ తెలిపిన వివరాల ప్రకారం ఆత్రేయపురం మండలం ర్యాలి గ్రామానికి చెందిన మెర్ల కొండయ్య (24) అనే యువకుడు మూడు సంవత్సరాల క్రితం తన తల్లి మందలించిందని కోపంతో పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నం చేసాడు. వైద్య చికిత్సతో ప్రాణాపాయం నుంచి బయటపడినా అప్పటినుండి కాళ్లు చేతులు సరిగా పనిచేయక బాధపడుతూ ఉన్నాడు. పనికి వెళ్లకుండా ఇంటి వద్ద ఉంటున్న అతను తన తల్లికి భారంగా మారానని భావించి ఈనెల 8వ తేదీన పురుగుల మందు తాగి మరోసారి ఆత్మహత్యాయత్నం చేసాడు. పరిస్థితి విషమంగా ఉండడంతో అక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసం రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందాడు. ఆసుపత్రి నుంచి వచ్చిన సమాచారం మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సుధాకర్ తెలిపారు.

బిజెపి ప్రభుత్వ విధానాలపై కాంగ్రెస్ నిరసన

విశాలాంధ్ర - కొత్తపేట : దేశంలో బిజెపి ప్రభుత్వం నిరంకుశ ప్రజావ్యతిరేక విధానాలతో ప్రజలు అల్లాడిపోతున్నారని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధికార ప్రతినిధి, కొత్తపేట అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ముషిణి రామకృష్ణారావు ధ్వజమెత్తారు. శుక్రవారం కొత్తపేట అసెంబ్లీ నియోజకవర్గంలో ముషిణి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు ఎల్ఐసి కార్యాలయం మరియు స్టేటుబ్యాంక్ ఆఫ్ ఇండియా ఎదుట ధర్నా నిర్వహించి కేంద్రప్రభుత్వ నిరంకుశ ప్రజావ్యతిరేక విధానాలకు తీవ్ర నిరసన తెలియజేసారు. ఈ సందర్భంగా కొత్తపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ బాధ్యులు ముషిణి రామకృష్ణారావు మాట్లాడుతూ భారతీయ స్టేటుబ్యాంక్ వంటి జాతీయ బ్యాంకులలోను ఎల్ఐసి వంటి ప్రభుత్వ సంస్థలలో నిరుపేద ప్రజలు దాచుకొన్న లక్షలకోట్ల రూపాయల సొమ్మును షేర్లరూపంలో కార్పొరేట్ సంస్థల చేతుల్లో పెట్టి లక్షలకోట్ల రూపాయలు నష్టపోయి నిరుపేదలసొమ్ము దుర్వినియోగం చేస్తూ పేదల జీవితాలతో ఆడుకొంటుందని తీవ్రంగా విమర్శించారు. ప్రభుత్వ ఆస్తులు పరిశ్రమలు ఎయిర్ లైన్స్ రైల్వే వంటి ప్రభుత్వ రంగ సంస్థలను ప్రవేట్ కార్పొరేట్ సంస్థలకు దారాదత్తం చేస్తున్నదని ముషిణి విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ ఒబిసి విభాగం రాష్ట్ర కోఆర్డినేటర్ బిఎజెడబ్ల్యూ రెడ్డిబాబు, ఎస్‌సి విభాగం రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దేవరపల్లి రాజేంద్ర బాబు కొత్తపేట పార్టీ సీనియర్ నాయకులు సలాది వెంకటానందం, కడియాల సత్యనారాయణమూర్తి, కడలి సత్యనారాయణ, యువజన కాంగ్రెస్ నాయకులు డాక్టర్ సురేష్, బాబు ముషిణి లక్ష్మణ్, యెల్లమెల్లి వెంకటేశ్వరరావు, దొమ్మేటి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాల నివారణ పై అవగాహన సదస్సు

విశాలాంధ్ర - కాకినాడ : జిల్లా ఎస్పీ యం రవీంద్రనాథ్ బాబు ఐపీఎస్ ఆదేశాల పై కాకినాడ ట్రాఫిక్ డిఎస్‌పి యం వెంకటేశ్వరరావు, ట్రాఫిక్ 2 స్టేషన్ ఇన్స్పెక్టర్ డియస్ చైతన్య కృష్ణల నేతృత్వంలో ట్రాఫిక్ ఎస్ఐ యం ఏసుబాబు ఇతర ట్రాఫిక్ అధికారులు మరియు సిబ్బందితో కూడిన బృందం రహదారి భద్రత మరియు రోడ్డు ప్రమాదాల నివారణ చర్యలలో భాగంగా శుక్రవారం ఎపిఎస్‌ఆర్‌టిసి డిపో, కాకినాడ నందు సంస్థ డ్రైవర్లకు అవగాహన సదస్సును నిర్వహించినారు. ఈ అవగాహన శిబిరంలో కాకినాడ జిల్లాలో జరుగుతున్న రోడ్డు ప్రమాదాలు, ఆర్‌టిసి బస్సుల సంబంధిత రోడ్డు ప్రమాదాలు, ఫుట్ బోర్డు ప్రయాణ ప్రమాదాలు గూర్చి హైవేలో బస్సులు నిలుపుదల వలన జరిగే ప్రమాదాలు, అతివేగంగా డ్రైవింగ్ చెయ్యడం వలన జరిగే ప్రమాదాలు, ట్రాఫిక్ సిగ్నల్స్, ట్రాఫిక్ రూల్స్ పై డ్రైవర్లకు అవగాహన కల్పించినారు. ఈ అవగాహన సదస్సులో ఎపిఎస్‌ఆర్‌టిసి డిపో మేనేజర్, ట్రాఫిక్ సూపరవైజర్లు మరియు మెకానిక్ సిబ్బంది పాల్గొన్నారు.

సామాజికరుగ్మతలపై పోరాడిన సావిత్రిభాయిపూలే

విశాలాంధ్ర - నిడదవోలు : సామాజిక రుగ్మతలపై పోరాడిన మొట్ట మొదటి మహిళ సావిత్రిభాయి పూలే అని నిడదవోలు పట్టణ మున్సిపల్ చైర్మన్ భూపతి ఆదినారాయణ అన్నారు. నిడదవోలు ఎమ్మెల్యే జి శ్రీనివాస్ నాయుడు కార్యాలయంలో సావిత్రిబాయి పూలే వర్ధంతి శుక్రవారం నిర్వహించారు. సావిత్రిబాయి పూలె చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నిడదవోలు, మండల.పట్టణ వైసీపీ అధ్యక్షులు,నిడదవోలు మండల జడ్పిటిసి నిడదవోలు పట్టణ వైస్ చైర్మన్లు,పట్టణ కౌన్సిలర్ మరియు నిడదవోలు, పెరవలి ఉండ్రాజవరం మండలాల వైస్ ఎంపీపీలు, గ్రామ సర్పంచులు ఎంపీటీసీలు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

పారిశుధ్యంపై స్పెషల్ డ్రైవ్

విశాలాంధ్ర - కాకినాడ : క్లీన్ ఆంధ్రప్రదేశ్‌లో భాగంగా ప్రజలకు మరిన్ని మెరుగైన పారిశుధ్య సేవలు అందించేందుకు ప్రత్యేక కార్యాచరణను సిద్ధం చేసినట్లు నగరపాలక సంస్థ కమిషనర్ కే రమేష్ చెప్పారు. 15 రోజుల్లో పరిస్థితి మెరుగుపడకపోతే చర్యలు తప్పవని స్పష్టం చేశారు. కార్పొరేషన్ కార్యాలయంలో శుక్రవారం ఏడిసి సిహెచ్ నాగ నరసింహారావుతో కలిసి పారిశుధ్యం పై కమిషనర్ సమీక్షించారు. హూపర్ టిప్పర్ వాహనాలు సక్రమంగా ఇళ్ల వద్దకు వెళ్లకపోవడం, కొంతమంది కార్మికులలో నిర్లిప్తత, పర్యవేక్షణాలోపం వల్ల అనేక చోట్ల ప్రజలు చెత్తను రోడ్లపై వేస్తున్న విషయం తమ దృష్టికి వచ్చిందని కమిషనర్ చెప్పారు. ఎన్నో వ్యయ ప్రయాసలకోర్చి పారిశుధ్య విభాగంలో అనేక పాలనా సంస్కరణలు చేపడుతున్నప్పటికీ ఆశించిన ఫలితాలు రావడం లేదన్నారు. ముఖ్యంగా ఇళ్ల వద్దకే వెళ్లి చెత్తను సేకరించే హూపర్ టిప్పర్ వాహనాలు ఇకపై మధ్యాహ్నం ఒంటిగంట వరకూ సేవలందించాల్సిందేనని స్పష్టం చేశారు. అదనపు కమిషనర్ సిహెచ్ నాగ నరసింహారావు మాట్లాడుతూ కొన్నిచోట్ల హూపర్ టిప్పర్ వాహనాలు డ్రైవర్లు నిర్లక్ష్యంగా వ్యవహరించడం, పారిశుధ్య విభాగంలో పర్యవేక్షణ లోపంపై అనేక ఫిర్యాదులు ఉన్నాయని కమిషనర్ దృష్టికి తీసుకువచ్చారు. సమావేశంలో నగరపాలక సంస్థ ఆరోగ్య అధికారి డాక్టర్ పృథ్వీ చరణ్, డిఈ మాధవి, శానిటరీ సూపర్వైజర్లు జిలాని, రాంబాబు, శానిటరీ ఇన్స్పెక్టర్లు పాల్గొన్నారు.

ఎన్ఎసిఎల్‌లో ఘనంగా జాతీయ భద్రత వారోత్సవాలు

విశాలాంధ్ర - కొత్తపేట : ఈతకోట గ్రామం ఎన్ఏసిఎల్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ కంపెనీలో 52 వ జాతీయ భద్రతా వారోత్సవాలు శుక్రవారం ఘనంగా ముగిశాయి. ప్లాంట్ హెడ్ సీనియర్ జీఎం బి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిర్వహించిన భద్రతా వారోత్సవాల ముగింపు కార్యక్రమానికి పరిశ్రమల శాఖ డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ డి రాధాకృష్ణ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వివిధ పరిశ్రమలలో జరిగిన ప్రమాదాల గురించి ఎన్ఎసిఎల్ ఫ్యాక్టరీ కార్మికులకు వివరించారు. అటువంటి ప్రమాదాలు జరగకుండా ఉండాలంటే పని అనుమతి పద్ధతులు తప్పనిసరిగా పాటించాలని కోరారు. పరిశ్రమలో పనిచేస్తున్న కార్మికులు వ్యక్తిగత క్రమశిక్షణ, భద్రతా చర్యలతో ఎన్ఎసిఎల్ 9 మిలియన్ సేఫ్టీ మాన్ హవర్స్ సాధించారని పేర్కొన్నారు. అలాగే భద్రత అనేది ఇంటి నుండి మొదలు కావాలని ప్రమాదరహిత ఫ్యాక్టరీలలో ఎన్ఎసిఎల్ ఫ్యాక్టరీ ఒకటిగా నిలవడం సమిష్టి కృషికి నిదర్శనం అని అభినందించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌పిడి హెడ్ పి శుభాకర్, ప్రొడక్షన్ హెడ్‌వై ప్రవీణ్ కుమార్, సేఫ్టీ ఆఫీసర్ పికోటేశ్వరరావు, అధిక సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.

పార్టీ గెలుపునకు బాధ్యతగా పనిచేయాలి

విశాలాంధ్ర - సీతానగరం : పార్టీ గెలుపు కోసం ప్రతీ ఒక్కరూ బాధ్యతగా పనిచేయాలని రాజానగరం నియోజకవర్గం ఎమ్మెల్యే జక్కంపూడి రాజా అన్నారు. మండలంలో గల బాలాజీ దియాటర్లో శుక్రవారం ఎమ్మెల్యే జక్కంపూడి రాజా ముఖ్య అతిథిగా వాలంటీర్లు, గృహసారధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజా మాట్లాడుతూ వైఎస్ఆర్సిపి పార్టీ అధికారంలోని వచ్చినప్పటినుండి నేటి వరకు వాలంటీర్ వ్యవస్థ ద్వారా ప్రజలకు అవినీతి రహిత ప్రాణం అందిస్తుందని అన్నారు. వాలంటీర్లు, కొత్తగా నియమితులైన గృహసారథులు, మండల కన్వీనర్లు, వార్డు కన్వీనర్లు సమన్వయం అవుతూ పార్టీ గెలుపు కోసం అహర్నిశలు పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గుర్రాల జ్యోత్స్న మండల కన్వీనర్ గంట శ్రీను కో కన్వీనర్ కరటూరి హరిబాబు నియోజకవర్గ బూత్ కమిటీ అధ్యక్షుడు గద్దె వెంకటకృష్ణ చౌదరి, సర్పంచ్ ముత్యాలు, సత్యం రాంపండు మొదలగు అన్ని గ్రామాల వైసిపి నాయకులు, కార్యకర్తలు వాలంటీర్లు, గృహ సారథులు తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర గోదావరి జిల్లా

కాకినాడ, తూర్పుగోదావరి, కోనసీమ

పామాయిల్ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

విశాలాంధ్ర-దేవరపల్లి: పామాయిల్ నరికే కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ఆంధ్ర ప్రదేశ్ పామాయిల్ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు తుమ్మల సత్యనారాయణ అన్నారు. దేవరపల్లి మండలం ఎర్నగూడెం పామాయిల్ ఫ్యాక్టరీ వద్ద దేవరపల్లి గోపాలపురం నల్లజర్ల మండలాల కార్మికుల సమావేశం పామాయిల్ కార్మికులు గోనే పెల్లి కస్తూరి అధ్యక్షతన సమావేశం జరిగింది ఈ సమావేశంలో పామాయిల్ కార్మికులకు సబ్సిడీ ద్వారా గడలు కత్తులు ఇవ్వాలని గ్రూప్ ఇన్సూరెన్స్ ద్వారా ప్రమాదం జరిగిన గాయపడిన వారికి వైద్య ఖర్చులు చనిపోయిన కుటుంబాలకు ఇవ్వాలని ట్రైనింగ్ క్యాంపులు ఏర్పాటు చేయాలని వివిధ సమస్యలతో కూడిన వెనక పత్రాన్ని త్రీ ఎఫ్ ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ యాజమాన్యానికి అందజేశారు సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తామని వివరించినట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో భగత్ ఎం. భరత్ కుమార్, ఎం. శ్రీను, గోపి, వెంకటేశ్వరరావు, ఏడుకొండలు, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

బాధ్యతాయుత యువతగా తయారవ్వాలి



విశాలాంధ్ర-గండేపల్లి: గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య ఇంజనీ రింగ్ కళాశాలలో ఇంజనీరింగ్, ఆదిత్య గ్లోబల్ బిజినెస్ స్కూల్ విద్యార్థులతో డాక్టర్ జయప్రకాశ్ నారాయణ ముఖా ముఖి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వల్పకాలిక ప్రయోజనాలకు, అవసరాలకు ప్రలోభాలకు లోనుకాకుండా దీర్ఘకాలిక ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని ప్రణాళికలు వేసి భావితరాలకు బంగారు బాట వేసే విధంగా యువత ఆలోచనలు ఉండాలని సూచించారు. అత్యధిక యువశక్తి ఉన్న మన భారతదేశం అభివృద్ధి చెందకుండా ఉండటానికి కారణం మనలో ప్రాంతాల, భాషల ,కులాల మతాల పార్టీల పరంగా వ్యత్యాసాలు ఉండటమే అని అభిప్రాయం వ్యక్తం చేశారు. అనంతరం డాక్టర్ జయప్రకాష్ నారాయణను ఆదిత్య యాజమాన్యం తరపున, జ్ఞాపిక దుశ్శాలువతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆదిత్య విద్యాసంస్థల అధినేత డాక్టర్ ఎన్. శేషారెడ్డి, కాకినాడ రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షులు వైడి రామారావు, ఆదిత్య వైస్ చైర్మన్ డాక్టర్ ఎన్. సతీష్ రెడ్డి, డైరెక్టర్ నల్లమిల్లి శృతి రెడ్డి, ప్రిన్సిపాల్స్. డాక్టర్ ఎం. శ్రీనివాస రెడ్డి, డాక్టర్ డోలా సుబ్రహ్మణ్యం, డాక్టర్ ఆదిరెడ్డి రమేష్, డాక్టర్ సంజయ్ కుమార్, ఉపాధ్యాయ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

అంగరలో మండల వ్యవసాయ సలహా మండలి సమావేశం

విశాలాంధ్ర-కపిలేశ్వరపురం: మండలంలోని అంగర రైతు భరోసా కేంద్రంలో మండల వ్యవసాయ సలహా మండలి సమావేశము చైర్మన్ పుట్టా కృష్ణ మూర్తి అధ్యక్షతన జరిగిన సమావేశంలో వ్యవసాయ రెవెన్యూ నీటి పారుదల శాఖ అధికారులు మండలంలో గ్రామ వ్యవసాయ సహాయకులు పాల్గొన్నారు. సమావేశంలో భాగంగా వ్యవసాయ శాఖ తరుపున రబీ పంట నమోదు జరిగిన రైతుల జాబితాను సామాజిక తనిఖీ కొరకు ఆయా గ్రామాల్లోని రైతు భరోసా కేంద్రం వద్ద ప్రచురించడం జరిగింది. అభ్యంతరాలను స్వీకరించడం తుది పంట నమోదు జాబితా తేదీ 20న ప్రచురించడం జరుగుతుంది. ప్రస్తుతం పురుగులు మరియు తెగుళ్లు నీటి ఎద్దడి పై సలహా మండలి సభ్యులు చర్చించారు. నీటిపారుదల శాఖ మండలంలో ఉన్న సుమారు 16,250 ఎకరాలకు గాను ఎటువంటి నీటి ఎద్దడి లేకుండా మంచి మేలైన వ్యవసాయ దిగుబడులు పొందే విధంగా చర్యలు తీసుకొనుటకు నీటిపారుదల అధికారులతో మండలి సభ్యులు జడ్పిటిసి పి. అబ్బు, సలహా మండలి సభ్యులు దుర్గారావు, నక్కా సింహా చలం, తహసిల్దార్ కె సూర్యరావు, వ్యవసాయ అధికారి కెవిఎస్ రమేష్ కుమార్, ఇరిగేషన్ ఏఈ కె సుబ్బారావు, వివిధ గ్రామాల వ్యవసాయ సహాయకులు పాల్గొన్నారు.

కోనసీమ అల్లర్ల నష్టం పూడ్చేదెవరు

విశాలాంధ్ర-అమలాపురం: కోనసీమ అల్లర్లలో నిందుతులపై పెట్టిన కేసులు ఎత్తివేస్తామని. రానున్న ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని రాష్ట్ర ప్రభుత్వం ఉత్సాహంగా ప్రకటన చేస్తోంది. ఉమ్మడి జిల్లాల ఇంచార్జి మిదున్ రెడ్డి ఇటీవల నిర్వహించిన సమావేశంలో కోనసీమ అల్లర్లలో విధ్వంసం సృష్టించిన వారిపట్ల ఎంతో ప్రేమ కనబరుస్తూ ప్రకటన చేయటాన్ని పలువురు తప్పు పడుతున్నారు. ఈ అనాగరిక సంఘటనలో సమాన్యులతో పాటు పేరు మోసిన రౌడీ షీటర్స్ పాల్గొన్నారు. ఈ ఘటనలో రాష్ట్ర రవాణా శాఖా మంత్రి పినిపే విశ్వరూప్ అద్దెకు ఉంటున్న క్యాంప్ ఆఫీస్‌ను విధ్వంసకారులు తగులబెట్టారు. అలాగే ముమ్మిడివరం ఎమ్మెల్యే పొన్నాడ సతీష్ కుమార్ ఇంటిని కూడా తగులబెట్టారు. దీనివల్ల మంత్రివిశ్వరూప్ క్యాంపు ఆఫీస్‌కి కోటిన్నర నష్టం జరిగింది. ఎమ్మెల్యే పొన్నాడ సతీష్ కుమార్ ఇంటికి కోటి రూపాయలు నష్టం జరిగింది. కేసుల ఎత్తివేత పట్ల ప్రభుత్వంకి ఉన్న ఉత్సాహం నష్టపోయిన వారికి సహాయం చేయాలని ఆ వర్గం డిమాండ్ చేస్తోంది. నష్టం మాకే అవమానాలు మాకేనా అంటూ నిట్టూరుస్తున్నారు. సామాజిక వర్గాల ఆత్మాభిమానానికి సంభందించిన సున్నితమైన అంశంలో ప్రభుత్వం కేసులు ఎత్తివేస్తున్నట్లే నష్టపోయిన ఇళ్లకు పరిహారం ఇచ్చి బాలన్స్ చేయాలని నాయకులు కోరుతున్నారు.

91వ రోజుకు చేరుకున్న ఇదేం కర్మ

విశాలాంధ్ర-కరప: తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన మన రాష్ట్రానికి ఇదేం కర్మ కార్యక్రమం పిల్లి అనంతలక్ష్మి సత్యనారాయణ మూర్తి ఇంటింటికి ప్రచారం చేయ డం నేటితో 91వ రోజు పూర్తి చేసుకుందని అనంత లక్ష్మి సత్యనారాయణ మూర్తి తెలిపారు. శుక్రవారం కరప గ్రామంలో మన రాష్ట్రానికి ఇదేం కర్మ కార్యక్రమంలో ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల వలన ప్రజలు ఏ విధంగా నష్టపోతున్నారు. రాష్ట్ర అభివృద్ధి ఏ విధంగా కుంటుపడుతుందో ప్రజలకు తెలియజేస్తూ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని, పిల్లి అనంతలక్ష్మి సత్యనారాయణమూర్తి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాకర్ల బుజ్జిబాబు, దేవు జమిందార్, పంపన కన్నారావు, పులుపకూర శుభ మహేష్, వై సుకుమార్, సింహాద్రి, గొర్రెల వెంకన్న, నెల్లి శ్రీను, వెంకటలక్ష్మి చాత్రా ఇమాన్యుల్ పెమ్మాడ శ్రీను తదితర నాయకులు పాల్గొన్నారు.

అగ్నిప్రమాదాలపై మాక్ డ్రిల్

విశాలాంధ్ర - జగ్గంపేట : జాతీయ 52వ భద్రతా వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం కృష్ణవరం టోల్ ప్లాజా వద్ద హైవే అథారిటీ ఆధ్వర్యంలో జగ్గంపేట అగ్నిమాపక సిబ్బంది అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. హఠాత్తుగా గ్యాస్ లీకేజీ అయినప్పుడు మంటలు చెలరేగితే వాటిని ఎంతమేరకు అదుపు చేయగలం, గాయపడిన వారిని ఏ విధంగా రక్షించగలమనేది వివిధ రూపాల్లో మాక్ మాడ్రిల్ రూపంలో చేసి చూపించారు. మంటలను అదుపు చేసే విధానాన్ని జగ్గంపేట అగ్నిమాపక అధికారి లక్ష్మణరావు, ఎల్ ఎఫ్ నిలమయ్య, ఎఫ్ఎం సంతోష్‌లు వివరించారు. ఈ కార్యక్రమంలో టిబిఆర్ ప్లాజా మేనేజర్ కరిముల్లా, ఎస్‌డబ్ల్యూసి టోల్ మేనేజర్ చైతన్య, ఎస్‌డబ్ల్యూసి సేఫ్టీ ఆఫీసర్ ప్రసంజిత్, ఐఎంటి మేనేజర్ సుబ్బారావు, టోల్ ప్లాజా మరియు ఐఎంటి సిబ్బంది కృష్ణవరం గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

టెలిఫోన్ సృష్టికర్త అలెగ్జాండర్

విశాలాంధ్ర -భీమవరం టౌన్ : టెలిఫోన్ సృష్టికర్త అలెగ్జాండర్ గ్రాహం బెల్ టెలిఫోన్ కనుగొని హలో అంటూ మొదలు పెట్టిన రోజు సందర్భంగా భీమవరం టెలిఫోన్ కార్యాలయంలో జిల్లా సర్వోదయ మండలి ఆధ్వర్యంలో శుక్రవారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. భీమవరం టెలిఫోన్ డిఈటి డి చైతన్య కుమార్ వర్మ మాట్లాడుతూ ఎన్నో ఏళ్ళ క్రితం బధిరుల కోసం అలెగ్జాండర్ గ్రాహం బెల్ వినికిడి యంత్రానికి ప్రయత్నించారని, ప్రసార సాధనంగా టెలిఫోన్ ను కనుగొన్నారని, 1876 మార్చి 10న హలో అంటూ టెలిఫోన్ ప్రారంభించారని, హలో గ్రాహం బెల్ భార్య అని అన్నారు. నిర్వాహకులు చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ అలెగ్జాండర్ గ్రాహం బెల్ కనుగొన్న టెలిఫోన్ దశాబ్దాల కాలంగా రకరకాల మార్పులతో సమాజంలో ఉన్నాయని, నేడు ఆధునిక యుగంలో సెల్ ఫోన్ లేని వ్యక్తి లేరన్నారు. అనుక్షణం ప్రపంచమంతా హలో హలో అంటున్నారు అంటే అలెగ్జాండర్ గ్రాహం బెల్ సృష్టే అని అన్నారు. కార్యక్రమంలో ఎస్ డివోటి డి వెంకటరత్నం, జేటివి వి సుబ్బలక్ష్మి, తపాలా ప్రధాన కార్యాలయం హెడ్ పోస్ట్ మాస్టర్ కె అఖిబాబు, భట్టిప్రోలు శ్రీనివాసరావు, గంటా సుందర కుమార్, ఉండపల్లి రమేష్ నాయుడు, ఎండి సరోజిని పాల్గొన్నారు.

ఘనంగా సావిత్రిభాయి పూలే వర్ధంతి

విశాలాంధ్ర -భీమవరం: సంపూర్ణ విద్యే మహిళలకు సమాజంలో సముచిత స్థానం కల్పిస్తుందనే నినాదంతో సావిత్రి భాయి పూలే ఉద్యమించారని, మహిళలు వంటింటికే పరిమితం కాకుండా నాగరికత ప్రపంచంలోకి రావాలని సిఎస్ఎన్ కళాశాల కార్యదర్శి డాక్టర్ చీడే సత్యనారయణ అన్నారు. శ్రీవిజ్ఞానవేదిక అధ్వర్యంలో సిఎస్ఎన్ కళాశాలలో సంఘ సంస్కర్త సావిత్రిభాయి పూలే వర్ధంతి, ఉత్తమ ఉపాధ్యాయులకు సత్కారాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి మహిళ సావిత్రి బాయి పూలేను స్మరించుకోవాలన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సకుమళ్ళ సత్యనారయణ, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎం.డి.సలీమ్ ఖాన్, శ్రీవిజ్ఞానవేదికన కన్వీనర్ చెరుకువాడ రంగసాయి తదితరులు మాట్లాడారు. అనం తరం మహిళా అధ్యాపకులు ఐ.ప్రదీప, ఎం.డి.తోహిబా, కె.పవిత్రలను సత్కరించి, పలు పోటీల్లో విజేతలకు బహుమతులను, సర్టిఫికెట్లు అందజేశారు. కార్యక్రమంలో ఎం.డి.సరోజినీ, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా సీతా రాముల విగ్రహ ప్రతిష్ట

విశాలాంధ్ర - కలిదిండి: కోదండ రామాలయం నందు సీత రామ లక్ష్మణ విగ్రహాలు ప్రతిష్ట అత్యంత వైభవంగా జరిగాయి. శుక్రవారం మండలంలోని కొండంగి గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ కోదండ రామాలయం నందు శ్రీ హనుమాన్ లక్ష్మణ సీతా సమేత కోదండ రాముని విగ్రహ ప్రతిష్ట, ధ్వజస్తంభ, ద్వారా పాలకుల విగ్రహ, యంత్ర, శిఖర ప్రతిష్ట కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే దూలం. నాగేశ్వరరావు పాల్గొని పూజలు చేసి ధ్వజస్తంభ ప్రతిష్ట లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ ఐనాల. బ్రహ్మాజీ, వైస్ ఎంపీపీ కుసుంపూడి. కనక దుర్గారాణి, సర్పంచ్ తిరుమల శెట్టి. జ్యోతి, ఎంపీటీసీ ఇమ్మానేని లక్ష్మణరావు , చిట్టూరి బుజ్జి, పడవల శ్రీను, కోక కోటేశ్వరరావు, ముద్దం గాధీ, సత్యనారాయణ, తిరుమల శెట్టి, సుబ్రహ్మణ్యం, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కోదండరామ స్వామి వారిని దర్శించారు పూజలు చేసి తీర్థప్రసాదాలు స్వీకరించారు, అనంతరం అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. కమిటీ సభ్యులు తగిన ఏర్పాట్లు చేశారు.

పిప్పరలో దీవెన పండుగలు

విశాలాంధ్ర-తాడేపల్లిగూడెం రూరల్: పిప్పర గ్రామంలో నిస్సీ కల్వరి దీవెన పండుగలు నిర్వహిస్తున్నామని బ్రదర్ ఆకుల అబ్రహంతెలిపారు. శుక్రవారం గణేష్ నగర్ లో ఆయన స్వగృహం వద్ద విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల12,13, 14,15,16 తేదీలలో ప్రతిరోజు సాయంత్రం గం.6లకు ప్రార్ధన సమావేశాలు ప్రారంభమవుతాయని తెలిపారు. మహిమకరమైన ఈ 5 రాత్రులు ప్రార్ధనలో పాల్గొని యేసయ్య దీవెనలు పొందాలని విజ్ఞప్తి చేశారు. రోగులకు,పరీక్షలు రాసే విద్యార్థినీ విద్యార్థులకు ప్రత్యేక ప్రార్ధనలు జరుగుతాయని తెలియజేశారు. ప్రతిరోజు సభలకు హాజరయ్యే వారికి భోజన సౌకర్యం ఏర్పాటు చేశామని తెలిపారు. పిప్పర మెయిన్ రోడ్ లో పెట్రోల్ బంక్ పక్కన, తుమ్మలపల్లి సూర్యనారాయణ గ్రౌండ్లో సభలు జరుగుతాయని వివరించారు.గత 14 సంవత్సరాలుగా ఈ సభలు నిర్వహిస్తున్నామని అన్నారు. 14వ వార్షికోత్సవ సభలలో పాస్టర్లు ఆకుల హేమంత్ పాల్, మాథ్యుస్, జయరాజు, జాన్ మంగాచార్యులు,నటరాజన్ లాజరస్ , ఏఆర్ స్టీవెన్సన్, బ్రదర్ యెషయా తదితరులు వాక్యోపదేశం చేస్తారని తెలియజేశారు. ఈ దీవెన పండుగలలో మహిమ కరమైన 5 రాత్రులలో పాల్గొని ప్రభువు దీవెనలు పొందాలని ఆయన కోరారు.

తల సేమియా చిన్నారులకు రక్తమార్పిడి

విశాలాంధ్ర-ఏలూరు: ప్రభుత్వ బోధనా ఆసుపత్రి ప్రాంగణంలో ఉన్న రెడ్ క్రాస్ తల సేమియా భవనంలో 9 మంది తల సేమియా చిన్నారులకు రక్తమార్పిడిని నిర్వహించినట్లు జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్ బివి కృష్ణారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా కృష్ణారెడ్డి మాట్లాడుతూ వేసవి కాలంలో రక్తదాతల కొరత ఎక్కువగా ఉంటుందని, తల సేమియా చిన్నారులు సకాలంలో రక్తం అందక ఇబ్బంది పడుతున్నారని, ప్రతి ఒక్కరు స్వచ్ఛందంగా రక్తదానం చేసి తల సేమియా చిన్నారులను ఆదుకోవాలని కోరారు. తల సేమియా చిన్నారులతో పాటు వారి తల్లిదండ్రులకు 30 మందికి ఉచిత భోజనం ఏర్పాటు చేసిన వైభవ్ జువెలరీస్ అధినేత గ్రంధి వెంకట అమరేంద్రకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెడ్ క్రాస్ కార్యదర్శి బి. బెన్నీ, డాక్టర్ ఆర్ ఎస్ ఆర్ కే వరప్రసాదరావు, ట్రెజరర్ రేవూరి శివప్రసాద్, గ్రంధి అంబిక, రెడ్ క్రాస్ సిబ్బంది పాల్గొన్నారు.

పోలవరం నియోజకవర్గం నుంచి చలో మచిలీపట్నం

విశాలాంధ్ర-జీలుగుమిల్లి: పోలవరం నియోజకవర్గంలో 7 మండలాల అధ్యక్షులతో సమావేశం ఏర్పాటు చేసి ఈనెల 14న మచిలీపట్నంలో ఏర్పాటు చేసిన జనసేన పార్టీ ఆవిర్భావ సభకు నియోజకవర్గం నుంచి కార్యకర్తలు నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పోలవరం జనసేన పార్టీ ఇంచార్జ్ చిర్రి బాలరాజు పిలుపునిచ్చారు. ఈ సభకు సుమారు రూ.5లక్షల మందితో ఏర్పాటు చేశారని 14 తేదీన జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పార్టీనీ ఉద్దేశించి కొన్ని కీలక నిర్ణయాలు తీసుకుంటారని తెలిపారు. 2024లో జనసేన అధికారం లోకి రావడం ఖాయం అని చిర్రి బాలరాజు కొనియాడారు. ఈ కార్యక్రమం లో గడ్డమునుగు రవి కుమార్, పసుపులేటి రము, చిన్ని, అడపా నాగరాజు, తోట రవి ,తెల్లం రవి ప్రసాద్, ఆది నారాయణ, వెంకన్న బాబు,కార్యకర్తలు పాల్గొన్నారు.

నులి పురుగుల నివారణకు మాత్రల పంపిణీ

విశాలాంధ్ర -కైకలూరు : మండలం లోని సీతనపల్లి, కొల్లేటికోట ప్రాధమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో కైకలూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో జాతీయ నులి పురుగులు కార్యక్రమంపై శిక్షణ కార్యక్రమం జరిగింది. 14,18 వ తేదీల్లో 1-19 సంవత్సరం వారికి నులిపురుగులు మాత్రలు తప్పనిసరిగా వేయాలని శిక్షణ కార్యక్రమం నకు అధ్యక్షత వహించిన ఇన్చార్జి మండల ప్రజాపరిషత్ అధికారి రవిశంకర తెలిపారు.మండల విద్యా శాఖ అధికారి డి. రామారావు మాట్లాడుతూ ప్రైవేట్ స్కూల్స్ సహకారం చేయకపోతే తన దృష్టిలో పెట్టండి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీతనపల్లి వైద్యాధికారిణి బి.హేమలత మాట్లాడుతూ 1 నుంచి 2 సంవత్సరం లకు సగం మాత్ర 2-19 సంవత్సరం లకు పూర్తి మాత్రను మధ్యాహ్నం భోజనం అయిన అరగంట తర్వాత మాత్ర నమిలి మింగాలి అని తర్వాత మంచి నీరు త్రాగాలి అని వివరించారు. సీతనపల్లి ఎం పి ఎచ్ ఓ మాట్లాడుతూ మండలం లో మొత్తం 1-19 సంవత్సరం పిల్లలు15252 మంది ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో కొల్లేటికోట ప్రాధమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డి. ఎల్. కిరణ్ పంచాయతీ కార్యదర్శులు, తనూజా కె.శ్రీనివాసరావు , వెంకటేశ్వరరావు గ్రేడ్ 5 పంచాయతీ కార్యదర్శులు, కరుణమ్మ, స్త్రీ ఆరోగ్య కార్యకర్తలు, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

టూరిజం అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేయాలి

జిల్లా కలెక్టర్ ప్రశాంతి

విశాలాంధ్ర-భీమవరం: జిల్లాలో వివిధ ప్రాంతాలలో టూరిజం అభివృద్ధికి గల అవకాశాలను పరిశీలించి, టూరిజం అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించాలని జిల్లా కలెక్టరు పి.ప్రశాంతి అధికారులను ఆదేశించారు.శుక్రవారం కలెక్టరు కార్యాలయంలో కలెక్టరు ఛాంబర్ లో టూరిజం అభివృద్ధిపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో ఇప్పటివరకు ఉన్న టూరిజం ప్రాజెక్టులు వాటి పనితీరును జిల్లా కలెక్టరు సమీక్షించారు. సన్ రైజ్ రిసార్ట్ సిద్ధాంతం, బీచ్ రిసార్ట్ పేరుపాలెం, పెద్దమల్లం రిసార్ట్స్ ఆచంట మండలం బోటింగ్ పాయింటు అండ్ రెస్టారెంట్ వలందర్ రేవు నరసాపురం,కాటన్ పార్క్ ఆకివీడు ప్రాపర్టీస్ పై జిల్లా కలెక్టరు సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ భీమవరంలో ఇరిగేషన్ కెనాల్లో బోటింగ్ ఏర్పాటు కు గల అవకాశాలను పరిశీలించాలని,పేరుపాలెం బీచ్ లో వసతులు మెరుగుపరిచేందుకు ప్రణాళిక రూపొందించాలని కలెక్టర్ సూచించారు. పేరుపాలెంలోనూ పెదమల్లం లోను విద్యుత్ కనెక్షన్లు ఇచ్చేలా ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. యలమంచిలి, ఆచంట మండలాల నుండి టూరిజం అభివృద్ధికి ప్రాంతా లను గుర్తించి ప్రతిపాదనలు అందజేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. మొగల్తూరు వద్ద బ్యాక్ వాటర్ లో బోటింగ్ కు గల అవకాశాలను పరిశీలించాలని, మొగల్తూరు సమీపంలో మొగల్తూరులో నేషనల్ హైవే సమీపంలో టూరిజం ప్రాజెక్టు అభివృద్ధికి ప్రతిపాదనలు రూపొందించాలని జిల్లా కలెక్టరు పి.ప్రశాంతి సూచించారు.ఈ సమావేశంలో ఇంచార్చి జిల్లా జాయింటు కలెక్టరు ఎం. సూర్య తేజ ,డిఆర్ఓ కె.కృష్ణవేణి, ఆర్డీ అండ్ ఈ డి టూరిజం వి.స్వామినాయుడు, జిల్లా టూరిజం అధికారి మేహర్రాజ్, ఈ ఈ టూరిజం, ఎలక్ట్రిసిటీ ఈ ఈ ఫీర్ అహ్మద్ ఖాన్, డి పి వో యం. నాగలత, సంబంధిత తహాశీల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు సిపిఎం సహాయం

విశాలాంధ్ర - వేలేరుపాడు : రెండు రోజులు క్రితం అగ్నిప్రమాదం వలన సర్వం కోల్పోయిన కన్నాయ గుట్ట గ్రామ బాధితులకు సిపిఎం ఆధ్వర్యంలో శుక్రవారం సహాయం అందించారు. జిల్లా కార్యదర్శి ఎ.రవి నష్టపోయిన ప్రతి కుటుంబాన్ని పరామర్శించి ప్రమాదానికి కారణాలను జరిగిన నష్టాన్ని అడిగి తెలుసుకున్నారు. అనంతరం 27 కుటుంబాలకు బియ్యం, నిత్యవసర సరుకులు, ఇతర సామాగ్రి అందజేశారు. పూరిల్లు నిర్మించుకుని జీవిస్తున్న పేద కుటుంబాల వారు ప్రతి ఏడాది వేసవిలో బిక్కుబిక్కుమంటూ జీవించాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. అగ్ని ప్రమాదం సంభవించినప్పుడు అందుబాటులో ఫైర్ ఇంజన్ లేకపోవడం వలన ఎక్కువ కుటుంబాల వారు నష్టపోతున్నారని ప్రభుత్వం దీనిపై దృష్టి సారించి మండలంలో ఫైర్ ఇంజన్ కేంద్రం ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వేలేరుపాడు, కుక్కునూరు మండల కార్యదర్శులు ధర్ముల రమేష్, వై. నాగేంద్ర, నాయకులు మడివి దుర్గారావు,మడకం ఏసుబాబు, కొత్త వెంకటేశ్వర్లు, గుమ్మాల వెంకట నర్సయ్య, సాయికిరణ్, మైబుఫాషా, వలీపాషా, రమేష్ లక్ష్యయ్య తదితరులు పాల్గొన్నారు.

చక్కపల్లిలో ఉచిత వైద్య శిబిరం

విశాలాంధ్ర- ముసునూరు: సాయిస్ఫూర్తి హాస్పటల్ వారిచే శనివారం చక్కపల్లి కూచిపూడి లక్ష్మీనారాయణ కమ్యూనిటీ హాల్ వద్ద ఉచిత వైద్య శిబిరం నిర్వహించనున్నట్టు మండల టిడిపి నాయకులు కూచిపూడి దేవంద్ర తెలిపారు. శుక్రవారం ఆయన విలేఖర్లతో మాట్లాడుతూ చింతలపూడి వారి సాయిస్ఫూర్తి హాస్పటల్ వైద్యులు ఆర్.భవ్య,డాక్టర్ పి.రవీంద్రబాబు,డాక్టర్ పి.మణికంత, డాక్టర్ బి.సూర్య,డాక్టర్ మురళీకృష్ణ లచే మండలంలోని పలు గ్రామస్తులు వచ్చి ఈ ఉచిత వైద్య శిబిరం ద్వారా ఉచిత వైద్య సేవలు పొందవచ్చనని, బి.పి,షుగర్ టేస్టులు కుడా ఉచితంగా చేయబడునని తెలియచేశారు.

మధ్యాహ్న భోజన పథకం కార్మికుల ధర్నా విజయవంతం చేయండి

విశాలాంధ్ర- ముసునూరు: ఈ నెల 20వ తేదీన విజయవాడలో జరుగు మధ్యాహ్న భోజనపథనం కార్మికుల రాష్ట్ర ధర్నాలో మండలంలోని 16 గ్రామాల్లో పనిచేస్తున్న మధ్యాహ్న భోజన పథకం కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా సిఐటియూ నాయకులు జి.రాజు పిలుపునిచ్చారు.శుక్రవారం ఆయన విలేఖర్లతో మాట్లాడుతూ పెండింగ్లో వున్న బిల్లులు ఇవ్వాలని,మోనూ చార్జిలు రూ.20లు ఇవ్వాలని,గ్యాసు ధరలు పెరుగుతున్నాయి ,కావున గ్యాస్ ప్రభుత్వమే సరఫరా చేయాలని,ధరలుపెరుగుదలకు అను గుణంగా బడ్జేట్ పెంచాలని,ఇలా పలు డిమాండ్లతో కూడిన అంశాలతో విజయవాడ అలంకార్ సెంటర్ వద్ద (ధర్నా చౌక్) ధర్నా నిర్వహించనున్నట్టు తెలిపారు. ఈ ధర్నా లో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.మండల వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు పిల్లి మురళీ వున్నారు.

నులిపురుగు నివారణతో సంపూర్ణ ఆరోగ్యం

విశాలాంధ్ర-టీ నరసాపురం: నులిపురుగు నివారణతో సంపూర్ణ ఆరోగ్యం చేకూరుతుందని మండల అభివృద్ధి అధికారి ఎన్ టీ స్వామి తెలిపారు. స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నులిపురుగు నివారణ కార్యక్రమంపై శుక్రవారం అవగాహనా కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన స్వామి మాట్లాడుతూ ఈ నెల 14వ తేదీన నిర్వహించే నులిపురుగు నిర్మూలన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. 19 సంవత్సరాల లోపు విద్యారినీ,విద్యార్థులకు డీవార్మింగ్ టాబ్లెట్స్ అందజేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ ఎమ్ శ్రీనివాస్, విద్యాశాఖాధికారి టీ రామ్మూర్తి, అప్పలరాజు గూడెం గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ టి నరసింహా స్వామి,ప్రధానోపాధ్యాయులు,పంచాయతీ కార్యదర్శులు,అంగన్వాడీ సూపర్ వైజర్స్, ఎఎన్ఎంలు తదితరులు పాల్గొన్నారు.

నిర్విరామంగా పేదలకు అన్నదానం

విశాలాంధ్ర-తణుకు: నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు ఆరిమిల్లి రాధాకృష్ణ ఆధ్వర్యంలో పట్టణంలో అన్నా క్యాంటీన్ 150 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా తణుకు పట్టణ నాయకుల చేతుల మీదుగా పేదలకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా జిల్లా తెలుగు రైతు కమిటీ ప్రధాన కార్యదర్శి వల్లూరి గంగయ్య మాట్లాడుతూ అన్నా క్యాంటీన్లో అన్నదాన కార్యక్రమం నిర్విరామంగా నేటికీ 150 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా అన్నా క్యాంటీన్ కు సహకరించిన దాతలు టిడిపి నాయకులకు, కార్యకర్తలు కృతజ్ఞతలు తెలిపారు. అన్నా క్యాంటీన్ నిరంతరాయంగా పేదలకు అన్నదానం చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో 27 వార్డు ఇన్చార్జి భిమానాధుని వెంకటసుబ్బారావు, సీనియర్ నాయకులు కాట్రగడ్డ రాజబాబు, 22వ వార్డు అధ్యక్షులు నడిపల్లి సతీష్, మల్లిన రాధాకృష్ణ , ఆచంట పురుషోత్తం, టిడిపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

స్త్రీ విద్యకు పునాది వేసిన పూలే

విశాలాంధ్ర-దేవరపల్లి: దేవరపల్లి మండలం పల్లంట్ల గ్రామంలో టిడిపి సీనియర్ నాయకులు కోయిలమూడి చినబాబు ఇంటి వద్ద సావిత్రిబాయి పూలే వర్ధంతి నిర్వహించారు. సావిత్రిబాయి పూలేచిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ స్త్రీ విద్యకు పునాది వేసిన సావిత్రిబాయి పూలే అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటీసీ, టీడీపీ రాష్ట్ర మహిళా అధికార ప్రతినిధి కోయిలమూడి సుధారాణి, టిడిపి సీనియర్ నాయకులు కోయిలమూడి చినబాబు, నల్లమాటి నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు

వైభవంగా ప్రారంభమైన ప్రతిష్ట మహోత్సవాలు

విశాలాంధ్ర-కపిలేశ్వరపురం: అంబేద్కర్ కోనసీమ జిల్లా కపిలేశ్వరపురం మండలం టేకిలో శ్రీ భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి వారి ఆలయ ఆవరణలో నూతనంగా నిర్మించిన అభయ ఆంజనేయస్వామి వారి విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలు బుధవారం నుండి ప్రారంభమయ్యాయి. మూడు రోజుల పాటు నిర్వహించే కార్యక్రమంలో భాగంగా విశ్వక్సేన పూజ, పుణ్యా వచనం, అగ్ని ప్రతిష్టాపన, నీరాజనం, మంత్రపుష్పం, విగ్రహ ప్రతిష్ట ప్రధాన హెూమాలు గోపూజ, అంకురార్పణ, దేవి పూజ తదితర పెద్దింటి వెంకట విశేష పూజలు నిర్వహించారు. పెద్దింటి వెంకట లక్ష్మి నరసింహ చార్యులు బ్రహ్మత్వంలో యార్లగడ్డ రామకృష్ణ, చింత సూర్యనారాయణ దంపతుల ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం గ్రామాల్లో స్వామివారిని భాజా భజంత్రీలతో గ్రామోత్సవం నిర్వహించారు. శుక్రవారం ఉదయం విగ్రహ ప్రతిష్ట, పూర్ణాహుతి, శాంతి కళ్యాణం, అన్న సమారాధన నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి చేశామని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

గిడజాంలో గెరగల రాకతో పండుగ సందడి

విశాలాంధ్ర-రౌతులపూడి: గ్రామంలో అనాదిగా నిర్వహిస్తున్న నూకాలమ్మ అమ్మవారి గెరగల పండుగను ప్రజలు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. శంఖవరం మండలం మండపాం గ్రామంలో వెలిసిన నూకాలమ్మ అమ్మవారు గిడజాం గ్రామంలో వేంచేసి భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారి గెరగలను భక్తులు గ్రామమంతా ఊరేగిస్తూ పండగ జరుపుకున్నారు. ప్రతి సంవత్సరం క్రొత్త అమావాస్య ముందు శుక్రవారం ఈ విధంగా పండగ జరుపుకుంటామని గ్రామస్తులు తెలిపారు. గ్రామ సర్పంచ్ నిమ్మగట్ల పరంజ్యోతి, ఉప సర్పంచ్ సుంకర గంగ, గ్రామ పెద్దలు, నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

ఉమెన్స్ డే వేడుకలు

విశాలాంధ్ర-కాకినాడ : ఉప్పాడ కొత్తపల్లి మండలం అరబిందో - కాకినాడ సెజ్ లిమిటెడ్ ఆధ్వర్యంలో మూలపేటలోని అరబిందో ఫార్మా ఫౌండేషన్ వృత్తి విద్యా శిక్షణా కేంద్రం, ప్రతిభ కంప్యూటర్, కెరీర్ గైడెన్స్ సెంటర్స్లోని మహిళా ట్రైనీల కోసం అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా అడపా లక్ష్మి ప్రకాష్, ఆర్ట్ అఫ్ లివింగ్ శిక్షకులు టి.హిమ ఐశ్వర్య, ఎ.ఉమా మహేశ్వరి, ఎం. సత్య ప్రవల్లిక పాల్గొన్నారు. వక్తలు తమ అభిప్రాయాలు, జీవిత అనుభవాలను పంచుకోవడం ద్వారా సభికులకు ప్రేరణ ఇచ్చారు.

భక్తి, శ్రద్ధలతో యువ గణపతి కల్యాణం

విశాలాంధ్ర-అంబాజీపేట: మండలంలోని మాచవరం గ్రామ పంచాయతీ సమీపంలో వేంచేసియున్న సిద్ధి, బుద్ధి సమేత శ్రీ యువగణపతి స్వామి వారి కల్యాణాన్ని భక్తి, శ్రద్ధలతో నిర్వహించారు. బ్రహ్మశ్రీ కొడమంచలి వెంకటకృష్ణ నాగేశ్వరరావుశర్మ పర్యవేక్షణలో బ్రహ్మశ్రీ కొంపెల్ల రఘునాథశాస్త్రి బ్రహ్మత్వంలో తాళం రామకృష్ణ, గోపిలక్ష్మి దంపతులచే స్వామి వారి దివ్య కల్యాణాన్ని జరిపారు.

వైసీపీ పాలనలో అరాచకం

విశాలాంధ్ర - నిడదవోలు: వైసీపీ జగన్మోహన్ రెడ్డి పాలన అంత అరాచక పాలనేనని రాష్ట్రంలో అభివృద్ధి కాన రాదని ధరలు పెరిగి సామాన్యులు ఇబ్బందులకు గురవుతున్నారని నిడదవోలు పట్టణ టీడీపీ అధ్యక్షులు కొమ్మిన వెంకటేశ్వరరావు అన్నారు.నిడదవోలు నియోజకవర్గ ఇంచార్జ్ బూరుగుపల్లి శేషా రావు ఆధ్వర్యంలో స్థానిక 15వ వార్డులో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నిడదవోలు నియోజకవర్గం కార్యదర్శి తిరుపతి సత్యనారాయణ,కౌన్సిలర్ కారంకి నాగేశ్వరరావు, యూనిట్ ఇంచార్జ్ షేక్ కరీం, సింగంపల్లి బాబురావు, వరసాల రామకృష్ణ. ఇస్మాయిల్ ఖాన్, రామదాసు షాజహాన్, దొడ్డి రామారావు, కేదార శెట్టి వెంకటేశ్వరరావు,చెట్టేసాల్మన్ రాజు, మైనార్టీ సెల్ అజీజ్ భాష, విజయ్ కుమార్, రామారావు, కనుమూరి సీతారామయ్య, ముప్పిడి సత్యనారాయణ,నాగేశ్వరరావు ,వరప్రసాద్, మస్తాన్, సునీల్ టైలర్, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నాడు రాజన్న వెంట నాన్న.. నేడు జగనన్న వెంట నేను

విశాలాంధ్ర బ్యూరో - రాజమహేంద్రవరం : తన ఊపిరి ఉన్నంత కాలం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి అండగా, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి సేవ చేస్తానని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం ఉమ్మడి గోదావరి జిల్లాల జోనల్ ఇన్చార్జి జక్కంపూడి గణేష్ ప్రకటించారు. స్థానిక వివి గార్డెన్స్లో శుక్రవారం ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో జక్కంపూడి గణేష్ మాట్లాడుతూ నాడు తన తండ్రి, మాజీమంత్రి, జనయోధుడు జక్కంపూడి రామ్మోహనరావు, దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డికి ఏకలవ్య శిష్యునిగా పనిచేశారని గుర్తు చేశారు. తన తండ్రి మరణించే ముందు తనకు నాయకుడు రాజశేఖర్ రెడ్డి అయితే మీకు నాయకుడు జగన్ మోహన్ రెడ్డి అని చెప్పారని, ఆ మాటకు కట్టుబడి జగనన్నకు అండగా నిలబడి పనిచేస్తున్నామన్నారు. రాజకీయాల్లో నాకు రోల్ మోడల్ నా తండ్రి జక్కంపూడి రామ్మోహనరావేనని అన్నారు. రాష్ట్ర గ్రీనింగ్, బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ చైర్మన్ చందన నాగేశ్వర్, వైసిపి యువ నాయకులు దాడిశెట్టి శ్రీనివాస్, పినిపే శ్రీకాంత్, మెండికుదిటి శిరీష్, కాపు కార్పొరేషన్ డైరెక్టర్ చీకట్ల కిశోర్, కొట్టు విశాల్, నల్లా అజయ్ తదితరులు మాట్లాడారు.

కాకినాడలో అసుస్ ప్రత్యేక స్టోర్

విశాలాంధ్ర-కాకినాడ: దేశవ్యాప్తంగా బ్రాండ్ యొక్క వాణిజ్య కార్యకలాపాలను మరింత విస్తరించడంలో భాగంగా తైవనీస్ సాంకేతిక సంస్థ అసుస్ ఇండియా నేడు తమ ప్రత్యేకమైన బ్రాండ్ స్టోర్ను కాకినాడలో ప్రారంభించింది. ఈ నూతన ప్రత్యేకమైన స్టోర్ 305 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉండటంతో పాటుగా మొత్తం శ్రేణి ఎలక్ట్రానిక్స్ కంప్యూటర్ హార్డ్వేర్ అందుబాటులో ఉంటుంది. వీటిలో అసుస్ ప్రతిష్టాత్మకమైన ఉత్పత్తులు అయినటువంటి వివోబుక్, జెన్బుక్, జెన్బుక్,ఫ్లిప్, డెస్క్టాప్లు, రిపబ్లిక్ ఆఫ్ గేమర్స్ (ఆర్ఓజీ) ల్యాప్టాప్స్ ప్రదర్శించనున్నారు. ఈ విస్తరణ గురించి అర్నాల్డ్ సూ, బిజినెస్ హెడ్, కన్స్యూమర్ అండ్ గేమింగ్ పీసీ, సిస్టమ్ బిజినెస్ గ్రూప్, అసుస్ ఇండియా మాట్లాడుతూ "భారతదేశంలో తమ వాణిజ్య కార్యకలాపాలు విస్తరిస్తున్నామని చెప్పారు.

నులిపురుగుల నివారణ విజయవంతం చేయండి

విశాలాంధ్ర - గోపాలపురం : మనిషి ఎదుగుదలను హరించే నులిపరుగుల నిర్మూలన కార్యక్రమం విజయవంతం చేయాలని ఎంపీడీవో ఆర్. శ్రీదేవి వైద్య సిబ్బందికి సూచించారు. శుక్రవారం మండలంలోని ఎంపీడీఓ సమావేశ మందిరంలో ఎంపీడీవో అధ్యక్షతన నులిపురుగుల నిర్మూలన కార్యక్రమం పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా హుకుంపేట పి హెచ్ సి డాక్టర్.జె శ్రీనివాసరావు మాట్లాడుతూ ఒక సంవత్సరం నుండి 19 సంవత్సరాల వరకు విద్యార్థిని విద్యార్థులకు ఆల్బెండజల్ మాత్రలు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. మండలంలోని అంగన్వాడీ కేంద్రాల్లో, మండల ప్రాథమిక పాఠశాలలో, హైస్కూల్లోనూ జూనియర్ కళాశాలలోని విద్యార్థిని విద్యార్థులకు ఆల్బెండజోల్. మాత్రలువేయనున్నట్లు ఆయన తెలిపారు. అన్నదేవరపేట పిహెచ్సి వైద్యాధికారిణి పి.స్వర్ణలత మాట్లాడుతూ హుకుంపేట పిహెచ్సి పరిధిలో పిల్లలు5,606, అన్నదేవరపేట పిహెచ్సి పరిధిలో పిల్లలు 7400 మంది ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు టీపి సత్యప్రసాద్, భాష, ఆర్ నీలవేణి, త్రిమూర్తులు, సిహెచ్ఓఎస్ రూతమ్మ, ఐసిడిఎస్ ప్రాజెక్టు సహాయ అధికారి పద్మ వతి, వైద్య సిబ్బంది, అంగన్వాడీ వర్కర్లు, ఆశాలు పాల్గొన్నారు.

సావిత్రిబాయి పూలే వర్ధంతి

విశాలాంధ్ర - కాకినాడ : కాకినాడలోని స్థానిక ఇగ్నైటెడ్ హెల్పింగ్ మైండ్స్ మహిళా విభాగం వనిత ఆధ్వర్యంలో స్థానిక వనిత కార్యాలయంలో భారతదేశ మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు మరియు సంఘసంస్కర్త అయిన సావిత్రిబాయి పూలే వర్ధంతికి నివాళులర్పించారు. వనిత సమన్వయకర్త పావని మాట్లాడుతూ బాలికలందరూ సావిత్రిబాయి పూలేని ఆదర్శంగా తీసుకుని విద్యావంతులు కావాలని సూచించారు. ఐజిఎస్ఐటిఇడి హెల్పింగ్ మైండ్స్ సాహిత్య సమన్వయకర్త అయిన సఫీయా మానస మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే పురుషులతో సమానంగా స్త్రీల చదువు కొరకు ఎంతో కృషి చేశారని జ్ఞానాన్ని పెంపొందించుకునే జిజ్ఞాస లేకపోతే వాళ్లు మనుషులేకారని అన్నారని చెప్పారు. ఈ సందర్భంగా నిరక్షరాస్యులైన మహిళల కోసం అక్షర దీపం అనే కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు ప్రకటించారు. ప్రతీ శనివారం మధ్యాహ్నం వనిత కార్యాలయంలో వివిధ అంశాల పట్ల అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నామని, మహిళలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని హెల్త్ కోఆర్డినేటర్ సుమయ్య తెలిపారు. ఆసక్తి గల వారు ఈ ఫోన్ నెంబర్లకు 83280 22217, 90144 00577 సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్ పిఎన్ గౌతమ్, డిప్యూటీ డైరెక్టర్ మహేష్, జనరల్ సెక్రెటరీ మాలిం బాషా, యూత్ కో ఆర్డినేటర్ సలీం, వనిత కో ఆర్డినేటర్ పావని, బాలల కోఆర్డినేటర్ లక్ష్మి సౌజన్య, శివ, మసూద్, సఫియ మానస వరదా సురేష్, రఖీబ్, సఫియా రౌఫ్, సుమయ్య, పాల్గొన్నారు.

ప్రతి విద్యార్థికి నులి పురుగు నివారణ మందు అందాలి

విశాలాంధ్ర - సీతానగరం : ప్రతీ ఒక్క విద్యార్థికి నులి పురుగు నివారణ మందు అందాలని మండల వైద్య అధికారి డాక్టర్ రాజు అన్నారు. మండలంలో మండల పరిషత్ కార్యాలయంలో శనివారం ఎంపిడివో కె. రమేష్, వైద్య అధికారి డాక్టర్ రాజు ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ రాజు మాట్లాడుతూ మార్చి 14 జాతీయ నులి, పురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా మండలంలో ఉన్న అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, ఇంటర్, డిగ్రీ కళాశాలలలో నులిపురుగు నివారణ మందులు పంపిణీ చేయాలని అన్నారు. మండలంలో మొత్తం 57 ప్రభుత్వ, 17 ప్రయివేటు పాటశాలలు, రెండు ఇంటర్, డిగ్రి కళాశాలలో ఉన్నాయన్నారు. వీటిలో 12570 విద్యార్థులు ఉన్నారని అన్నారు. వీరందరికీ నులి పురుగు నివారణ మందులు పంపిణీ చేసేలా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ రాధాకృష్ణ, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు, అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

91వ రోజుకు చేరుకున్న ఇదేం కర్మ

విశాలాంధ్ర - కరప : తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన మన రాష్ట్రానికి ఇదేం కర్మ కార్యక్రమం ఇంటింటికి ప్రచారం చేయడం శుక్రవారంతో 91వ రోజు పూర్తిచేసుకుందని అనంతలక్ష్మి సత్యనారాయణ మూర్తి తెలిపారు. శుక్రవారం కరప గ్రామంలో మన రాష్ట్రానికి ఇదేం కర్మ కార్యక్రమంలో ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల వలన ప్రజలు ఏ విధంగా నష్టపోతున్నారు. రాష్ట్ర అభివృద్ధి ఏ విధంగా కుంటుపడుతుందో ప్రజలకు తెలియజేస్తూ కార్యక్రమం నిర్వహించినట్టు పిల్లి అనంతలక్ష్మి సత్యనారాయణమూర్తి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాకర్ల బుజ్జిబాబు, దేవు జమిందార్, పంపన కన్నారావు, పులుపకూర శుభ మహేష్, వై సుకుమార్, సింహాద్రి, గొర్రెల వెంకన్న, నెల్లి శ్రీను, వెంకటలక్ష్మి చాట్రా ఇమాన్యుల్ పెమ్మాడ శ్రీను తదితర నాయకులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన

విశాలాంధ్ర - ముమ్మిడివరం : ముమ్మిడివరం స్టేట్ బ్యాంక్ ఎదురుగా 216 జాతీయ రహదారిపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్లో గత మూడున్నరళ్ళకు పైగా చీకటి పాలన సాగుతుందని ప్రజాధనాన్ని దేశ సంపదను మోడీ ఆదానికి దోచిపెడుతున్నారని. మోడీ డౌన్ డౌన్ కాంగ్రెస్ పార్టీ జిందాబాద్ అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

27వ డివిజన్లో గడపగడపకు మన ప్రభుత్వం

విశాలాంధ్ర - కాకినాడ సిటీ : కాకినాడ సిటీ నియోజకవర్గం 27వ డివిజన్ దూది మిల్లు ప్రాంతంలో శుక్రవారం గడపగడపకు మన ప్రభుత్వం నిర్వహించారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కాకినాడ నగర అధ్యక్షురాలు, మాజీ మేయర్ సుంకర శివ ప్రసన్నసాగర్, ఎమ్మెల్సీ అభ్యర్థి కర్రి పద్మశ్రీ ఇంటింటికి వెళ్ళి ప్రజాసమస్యలు తెలుసుకుంటూ మూడున్నరేళ్ళ ప్రభుత్వ పాలనలో ప్రజలకు అందించిన లబ్ధిని ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా మాజీ మేయర్ సుంకర శివప్రసన్నసాగర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి పాలనలోనే ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి, సంక్షేమం సాధ్యమని స్పష్టం చేశారు. అన్ని వర్గాల ప్రజలు సీఎం జగన్మోహన్ రెడ్డి నాయకత్వాన్ని కోరుకుంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ నల్లబిల్లి సుజాత, స్థానిక నాయకులు రాజాన సూర్య ప్రకాష్, ఎన్ఎస్ రాజు, మన్యం బాబి, వరిపల్లి కృష్ణవేణి, వరిపల్లి శివ, చిలుకూరి మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

పత్తిపాడులో సావిత్రిబాయి పూలే వర్ధంతి వేడుకలు

విశాలాంధ్ర - ప్రత్తిపాడు : ప్రత్తిపాడు సీమాంధ్ర బీసీ సంక్షేమ సంఘం కార్యాలయంలో కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజవర్గం సీమాంధ్ర బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు గొంప శివకుమార్ యాదవ్ ఆధ్వర్యంలో శుక్రవారం సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా శివకుమార్ యాదవ్ మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే స్త్రీల విద్యాభివృద్ధి, హక్కుల కోసం కృషి చేసిన తొలి తరం మహిళ ఉద్యమకారిణి అన్నారు. ఈ కార్యక్రమంలో కిర్లంపూడి మండల సీమాంధ్ర బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు నైదాన రఘు, మొల్లేటి రాజా, దౌడపల్లి కృష్ణ, బత్తుల శివకుమార్, శీరసాల సత్య తదితరులు పాల్గొన్నారు.